నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 8





# ఆరోగ్యమస్తు

కార్పొరేట్ స్థాయి వైద్యసేవలకు బాన్సువాడ దవాఖాన కేరాఫ్‌గా నిలుస్తున్నది. అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేటులో వేలాది రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఉచితంగా లభిస్తున్నది. అత్యుత్తమ వైద్య సేవలకు గాను ఇప్పటికే బాన్సువాడ దవాఖాన రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులను సైతం అందుకున్నది. ఇప్పటి వరకు ఆరుసార్లు కాయకల్ప అవార్డులు వరించాయి.

- ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు
- అందుబాటులో అధునాతన పరికరాలు
- వైద్యసేవల్లో అవార్డులు అందుకుంటున్న బాన్సువాడ దవాఖాన

4



చేపపిల్లల కోసం ఏర్పాటుచేసిన కుండీలు

# సర్కారుకు సాయంగా ‘పోచంపాడ్ చేప పిల్ల’

- ప్రభుత్వానికి వ్యయం తగ్గిస్తున్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం
- నీలి విప్లవానికి బాసటగా సమృద్ధి పథంలోకి
- వందల చెరువులకు సరఫరా
- అరకొర ఉత్పత్తి నుంచి రాష్ట్రంలోనే రికార్డు స్థాయికి



-వివరాలు 3 లో..

# సత్తా చాటిన ఓటరు

**ఉమ్మడి జిల్లాలో** ఓటర్లు చైతన్యాన్ని చాటారు. మహిళలు సైతం భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకొని శభాష్ అనిపించుకున్నారు. మగవారికి తామేమీ తక్కువ కాదు, వారికంటే తామే ఎక్కువని మహిళామణులు నిరూపించారు. సందర్భం ఏదైనా మహిళలు అన్నింటా తమ వంతు పాత్ర పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నాటి నుంచి నేటి వరకు అనేక అంశాల్లో.. అనేక సందర్భాల్లో నడుం బిగించి ముందుకు నడిచారు. తాజాగా ఎన్నికల వేళ మహిళా లోకం మరోమారు తమ సత్తాను చాటింది. తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వారు ఉత్సాహం కనబరిచారు. కామారెడ్డి జిల్లాలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం మహిళా ఓటర్లు 3,45,915 మంది ఉండగా 2,79,063 మంది ఓటు వేశారు. 2018లో 78.83 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈ సారి 79.92 శాతం నమోదయ్యింది. నిజామాబాద్ జిల్లాలో 2018లో 73.81 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈ సారి 74.68 శాతం నమోదైంది. రెండు జిల్లాల్లో గత ఎన్నికల కన్నా పోలింగ్ శాతం పెరిగింది.

–ఖలీల్‌వాడి/కామారెడ్డి, డిసెంబర్ 1

- చైతన్యం చాటిన మహిళలు
- ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం
- ఉదయం నుంచే బారులు తీరి.. స్ఫూర్తిగా నిలిచిన వైనం
- భారీగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న మహిళామణులు
- కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో పెరిగిన పోలింగ్ శాతం
- పట్టణాలకన్నా పల్లెల్లోనే అధికం..

**కామారెడ్డి జిల్లాలో ..**

| | |
|---|---|
| మొత్తం ఓటర్లు | 6,72,953 |
| ఓటు హక్కు వినియోగించుకున్నవారు | 5,37,794 |
| పురుషులు | 2,58,722 |
| మహిళలు | 2,79,063 |
| మొత్తం పోలింగ్ | 79.92% |



వివరాలు 5 లో